క్లుప్తంగా

ఘనంగా మేడే వేడుకలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని మిర్చి కాంపౌండ్ శ్రామిక వాడలో శుక్రవారం సీపీఐ ఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి పార్టీ అనుబంధ ప్రజా సంఘాలు, సమాఖ్య శ్రామిక స్పందన, ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎర్రజెండాను కార్మిక సంఘాల నాయకులు ఆవిష్కరించారు. నాయకులు సాయిలు, లలిత తదితరులు పాల్గొన్నారు.

మత రాజ్యం వద్దు



ఖలీల్‌వాడి: దేశంలో మతరాజ్యం వద్దని, ప్రజాస్వామ్యమే ముద్దని సీపీఎం నాయకులు అన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర కమిటీ వేసిన బుక్‌లెట్‌ను విడుదలచేశారు. జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో దేశాన్ని నియంతృత్వం, మతతత్వం విధానాల నుంచి కాపాడాలన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నాయకులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి



మోపాల్: కేంద్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజాపంథా జిల్లా నాయకుడు చంద్రపు సాయాగౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని సిర్‌పూర్‌లో శుక్రవారం ఆయన మేడే వారోత్సవాల్లో భాగంగా జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా సాయాగౌడ్ మాట్లాడుతూ.. బీజేపీ పాలనలో ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు. నాయకులు దండు గంగమల్లు, సాయిబాబా గౌడ్, ఎర్రన్న, షాదుల్లా, లక్ష్మీ, హరిదాబేగం, స్వరూప పాల్గొన్నారు.

రాజేందర్ వర్ధంతి సభ



సిరికొండ: మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకుడు ములుగు రాజేందర్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా వారు రాజేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రమేష్, దామోదర్, సాయారెడ్డి, రమేష్, బాల్‌రెడ్డి, ఎర్రన్న, రాజేశ్వర్, పుష్పలత, గంగారాం పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు అభినందన



ధర్పల్లి: ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో మండలంలోని లిటిల్ హార్ట్స్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా విద్యార్థులను శుక్రవారం జిల్లాకేంద్రంలో డీఈవో దుర్గాప్రసాద్ అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ అల్లాడి శ్రీకాంత్, ఉపాధ్యాయులు ఉన్నారు.

జక్రాన్‌పల్లి మండలంలో..



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ జెడ్పీ పాఠశాల విద్యార్థులు ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా సదరు విద్యార్థులను శుక్రవారం 1996–97 ఎస్సెస్సీ గోల్డ్ బ్యాచ్, వీడీసీ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. పూర్వ విద్యార్థులు అంకం నరేష్ పురుషోత్తం, వీడీసీ సభ్యులు పుప్పాల శ్రీనివాస్, ప్రసాద్, నందు రెడ్డి ల్గొన్నారు.

రహదారులు గుంతలమయం





కార్పొరేషన్ రిపోర్ట్

ఒకటవ డివిజన్ ఖానాపూర్‌లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు

- ఇబ్బందుల్లో ఖానాపూర్ ప్రజలు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్ రూరల్: నగర మున్సిపల్ పరిధిలోని ఒకటో డివిజన్ ఖానాపూర్ గ్రామంలో రహదారులు గుంతలమయంగా మారాయి. గతంలో గ్రామ ముఖద్వారం నుంచి అర కిలోమీటర్ దూరం మాత్రమే డబుల్ రోడ్డు వేశారు. అరకొరగా నిధులు మంజూరు కావడంతో సగం పనులు పూర్తయ్యాయి. తిర్మన్‌పల్లి ఆకులకొండూర్ గ్రామాల మీదుగా వెళ్లే రోడ్డు కంకరతేలి ప్రమాదకరంగా ఉంది. దీంతో ప్రజలు వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే బైపాస్ రోడ్డు సైతం పూర్తిగా కంకర తేలింది. అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు.

కనీస సౌకర్యాలు కరువు..

ఖానాపూర్ ఒకటవ డివిజన్‌లో కనీస సౌకర్యాలు కూడా లేవని ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో పరిసరాలు అధ్వానంగా మారాయి. దీంతో దోమల విజృంభనతో రోగాలబారిన పడుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఖానాపూర్, మహ్మద్‌నగర్, వీరభద్రకాలనీలో తాగునీరు సమస్య వెంటాడుతుంది. ప్రస్తుతం గ్రామాల్లో మంచినీటి సమస్యలను తీర్చాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. కానీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తాగునీటి కోసం నానా పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



ఖానాపూర్ రోడ్డు గుంతలమయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఎక్కడ గుంత ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలి.

–వంశీరెడ్డి, ఖానాపూర్

సమస్యలను పరిష్కరించాలి..



ఖానాపూర్, వీరభద్రకాలనీ, మహ్మద్‌నగర్‌లలో తాగునీటి సమస్య ఉంది. రోడ్లు అధ్వానంగా మారాయి. అధికారులు స్పందించి వెంటనే గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

–కొర్వ రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ నాయకుడు, ఖానాపూర్

రాబోయేది ఇందిరమ్మ రాజ్యం



న్యాల్‌కల్‌లో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

మోపాల్: దేశంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని న్యాల్‌కల్, సిర్పూర్, ముదక్‌పల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిందని, కేంద్రంలో ఐదు గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి రానున్నామని తెలిపారు. నిజామాబాద్ ఎంపీగా అర్వింద్ ఐదేళ్లలో చేసేంది ఏమిలేదని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటువేసి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మంచిప్ప పాతడిజైన్ ప్రకారమే పనులు చేపట్టి సిరికొండ వరకు తాగునీటిని అందిస్తామన్నారు. పీసీసీ డెలిగెట్ బాడ్సి శేఖర్‌గౌడ్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, ఏల్లోల సాయిరెడ్డి, గంగాప్రసాద్, నారాయణ, తిరుపతి, సాయిలు, మోహన్‌రెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు..

నిజామాబాద్ రూరల్: మండలంలోని ముబారక్‌నగర్‌లోని భూలక్ష్మీ, పెద్దమ్మతల్లి ఆలయాల్లో శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆయన సతీమణి వినోధిని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గ్రామ పెద్దలు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు బలగాల ఫ్లాగ్‌మార్చ్



జక్రాన్‌పల్లి/ఇందల్వాయి: జక్రాన్‌పల్లి మండల కేంద్రంతోపాటు అర్గుల్ గ్రామం, ఇందల్వాయి మండలంలోని గన్నారంలో శుక్రవారం సెంట్రల్ రిజర్వ్ పోలీసులు, స్థానిక పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. రాబోయే పార్లమెంటరీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికలు సజావుగా జరగడానికి, ఓటర్లలో నమ్మకం కలిగే విధంగా కవాతు నిర్వహించారు. డిచ్‌పల్లి సీఐ మల్లేష్, ఎస్సైలు మహేష్ తిరుపతి,మనోజ్ ఉన్నారు.

అతుల్‌కుమార్‌కు ఘన నివాళి



ఖలీల్‌వాడి: నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఉద్యమ నాయకుడు అతుల్ కుమార్ అంజాన్‌కు సీపీఐ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన పోరాటాలను కొనియాడారు. నాయకులు సుధాకర్, రాజన్న, రంజిత్, నర్సింగ్ రావు, ఆనంద్, బాలయ్య, రవి పాల్గొన్నారు.

దేశ ప్రజలు మోదీ వైపే మొగ్గు





కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్.. ఓ హోటల్‌లో దోశ వేస్తూ, ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: దేశ ప్రజలంతా ప్రధాని మోదీ వైపే మొగ్గు చూపుతున్నారని, ఆయన మూడోసారి ప్రధాని కావాలని ఎదురుచూస్తున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మహాజన్ సంపర్క్‌లో భాగంగా శుక్రవారం ఆయన 37వ డివిజన్‌లో ఆయన కార్పొరేటర్ ముత్యాలు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేళ్లలో మోదీ, బీజేపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఇందూరు పార్లమెంట్‌పై మరోసారి కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈసారి 400 ఎంపీ సీట్లు సాధిస్తామన్నారు. అంతకుముందు ప్రచారంలో భాగంలో ఎమ్మెల్యే ఓ హోటల్‌లో దోశ వేశారు. లాండ్రీ షాప్‌లో బట్టలు ఇస్త్రీ చేశారు. నాయకులు టెంట్‌హౌస్ శ్రీనివాస్, మురళీకృష్ణ, గడ్డం రాజు, జ్యోతి, వెంకటేష్, సహదేవ్, విష్ణు, మోహన్, రామేశ్వర్, రవి, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



సిరికొండ: మండలంలోని తాటిపల్లి మాజీ ఉపసర్పంచ్ బరిగెల సంతోష్, బీఆర్ఎస్ నా యకులు శుక్రవారం బీజేపీలో చేరారు. వారికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్, లింబాద్రి, రమేష్, రాజు, మహేష్, భరత్, వినోద్ పాల్గొన్నారు.

పొలిటికల్ కార్నర్... ప్రచార పర్వం

జోరుగా కాంగ్రెస్ నేతల ప్రచారం



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్, సిర్‌పూర్ గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ నేతలు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ గోర్కంటి లింగం, వైస్ ఎంపీపీ అనిత ప్రతాప్‌సింగ్, నాయకులు గంగాప్రసాద్, నారాయణ, తిరుపతి, విద్యాసాగర్, సతీష్‌రావు, గంగాధర్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలో..



డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్, ఆరేపల్లి గ్రామాల్లో శుక్రవారం ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలకు మరింత పని దినాలు కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేసి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అమృతాపూర్ గంగాధర్, వాసుబాబు, ధర్మగౌడ్, చింత శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసన్, మురళి పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు, మైలారం, కుర్దుల్‌పేట్, చీమన్‌పల్లి, జినిగాల తండాల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. బాకారం రవి, నరేష్, ఎంపీటీసీ సతీష్, కుందేళ్ల శ్రీనివాస్, సంతోష్, దేగాం సాయన్న, ఆసిఫ్, ఎర్రన్న, రాజారెడ్డి, ప్రసాద్, రాంరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్ఎస్..



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ గంగాధర్, శేఖర్‌రెడ్డి, నూకల నర్సయ్య, లింబాద్రి, విజయేందర్, కిరణ్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలో..



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి, మెంట్రాజ్‌పల్లి, సుద్దపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు బీఆర్ఎస్ నాయకులు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ, సాయిలు, పద్మారావు, నడిపన్న, సుందర్, లింగం, యూసుఫ్, ఫైజల్ పాషా, జాకీర్, రాజలింగం పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం



సిరికొండ: మండలంలోని పోతన్నూర్ గ్రామంలో శుక్రవారం బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎంపీగా అర్వింద్‌ను గెలిపించాలని కోరారు. అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, రామస్వామి, రంజిత్‌రెడ్డి, గోవింద్, సంజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వాసం కోల్పోయింది

- బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం
- ఎంపీ అర్వింద్ ధర్మపురి



రాంపూర్‌లో మాట్లాడుతున్న ధర్మపురి అర్వింద్

డిచ్‌పల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల నాటకం ఇప్పటికే బట్టబయలైందని విమర్శించారు. గల్ఫ్ బోర్డు, చక్కెర ఫ్యాక్టరీలపై కాంగ్రెస్‌కి గతంలో లేని ప్రేమ ఇప్పుడు ఎన్నికలు రాగానే పుట్టిందని విమర్శించారు. ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్ నాయకులు బీజేపీపై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి కోరుకునే ప్రతిఒక్కరూ బీజేపీకి ఓట్లు వేయాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌కుమార్, గద్దె భూమన్న, వెంకటరమణ,సతీష్‌రెడ్డి, ప్రసాద్, సురేష్, లక్ష్మీనారాయణ, నవీన్ పాల్గొన్నారు.

ఇందల్వాయి రైల్వే గేటుపై ఫ్లైఓవర్..

ఇందల్వాయి: తాను గెలిస్తే ఇందల్వాయి రైల్వే గేటు వద్ద రైల్వే ఫ్లైఓవర్ నిర్మించి, ట్రాఫిక్ కష్టాలు తీరుస్తానని బీజేపీ ఎంపీ అభ్యర్థి అర్వింద్ ధర్మపురి హామీ ఇచ్చారు. మండలంలోని గన్నారం, లోలం గ్రామల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పక్కా హిందుత్వ వ్యతిరేక పార్టీ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల అభిమానం కోల్పోయిందన్నారు. బీజేపీకి వేసే ప్రతీ ఓటు దేశ ప్రగతికి, పేదల సంక్షేమానికి పునాది అవుతుందని అన్నారు. నాయిడి రాజన్న,కేపీ రెడ్డి, మోహన్ రెడ్డి, చిన్ను, విష్ణురెడ్డి, సక్కి శ్రీనివాస్, జగత్‌సింగ్ పాల్గొన్నారు.

ఎంపీ అర్వింద్‌పై గల్ఫ్ కార్మికుల చార్జిషీట్



రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): టీపీసీసీ ఎన్నారై సెల్, గల్ఫ్ కార్మికుల ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌పై గల్ఫ్ కార్మికుల చార్జిషీట్ విడుదల చేశారు. మండల కేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం గల్ఫ్ కాంగ్రెస్ నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గల్ఫ్ దేశాలలో భారతీయ కార్మికులకు అక్కడ కంపెనీలు ఇస్తున్న కనీస వేతనాలను, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 30నుంచి 50శాతం వరకు తగ్గిస్తూ సర్క్యూలర్లను జారీ చేసి కార్మికుల పొట్ట కొట్టిందన్నారు. మోదీ ప్రభుత్వం ఎన్నారైలకు ఆన్‌లైన్ ఓటింగ్ వ్యవస్థను ఎందుకు ఏర్పాటు చేయలేకపోయిందని ప్రశ్నించారు. గల్ఫ్ కార్మికుల సంఘాల గౌరవ అధ్యక్షులు, నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి గల్ఫ్ కార్మికుల కుటుంబాలు మద్దతు ఇచ్చి ఎంపీగా గెలిపించాలని కోరారు. గల్ఫ్ కార్మికుల ఓట్లు అడిగే ముందు ఎంపీ అర్వింద్ గల్ఫ్ కార్మికుల ప్రశ్నలకు జవాబు ఇవ్వాలన్నారు. టీపీసీసీ ఎన్నారై సెల్ అధ్యక్షుడు మంద భీంరెడ్డి, గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్, కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, నంగి దేవేందర్‌రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, చిన్నారెడ్డి సంతోష్‌రెడ్డి, నవీన్‌గౌడ్, గల్ఫ్ కార్మికులు పండరి, రవీందర్, మోహన్, ముకిద్, యాదగిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



హమాల్‌వాడిలో మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ఖలీల్‌వాడి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. నగరంలోని హమాలీవాడీలో శుక్రవారం ఆయన కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ దేశానికి చేసింది ఏమీ లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడిగా అవినీతి చేసి ప్రజల ధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎన్నో అభివృద్ధి పనులను మొదలు పెట్టిందన్నారు. మరింత అభివృద్ధి చెందాలంటే ప్రజల కోసం ఆలోచించే పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి ఓటు వేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, భక్తవత్సలం, నగర అధ్యక్షుడు కేశ వేణు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, రత్నాకర్, మల్లేష్, శంకరప్ప పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	70,700	వెండి (కిలో)	84,000
22 క్యారెట్స్	65,212	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సెల్	రిటైల్		హోల్‌సెల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	50	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	40	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	50
జిర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	60	80
వంకాయ	30	60	బీట్‌రూట్	25	50
పాలకూర	25	50	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	75	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్‌-1	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-1.30, 4.30,7.30,10.30
స్క్రీన్‌-2	బాక్(తెలుగు)-10.40,10.35 మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-1.40 శబరి(తెలుగు)-7.25
స్క్రీన్‌-3	శబరి(తెలుగు)-10.40 ప్రసన్నవదనం(తెలుగు)-1.30,10.40 బాక్(తెలుగు)- 4.35,7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్‌-1	ఆ ఒక్కటీ అడక్కు(తెలుగు)-1.35, 7.45 - టిల్లు స్క్వేర్(తెలుగు)-4.30 బాక్(తెలుగు)-10.40
స్క్రీన్‌-2	ది ఫల్ గై(ఇంగ్లీష్) -11.00, 1.50,7.20,10.10
	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ-తెలుగు)-4.40
స్క్రీన్‌-3	ప్రసన్నవదనం -1.10,4.15, 10.10 శబరి(తెలుగు)-7.20
స్క్రీన్ -4	బాక్(తెలుగు)-1.10 మంజుమ్మల్‌బాయ్స్ (తెలుగు)-4.20,7.35,10.30
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	బాక్ తెలుగు)
లలితామహల్	వకీల్‌సాబ్(తెలుగు)
విజయ్	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)

రోడ్డు పనులు ప్రారంభం

రెంజల్(బోధన్): రెంజల్ నుంచి ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి వరకు గల బండల్ల, మాసపురం రోడ్డు పనులను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. నాయకులు మొబిన్‌ఖాన్, సాయిబాబగౌడ్, మాజీ సర్పంచ్ మర్ల రమేశ్,నాగభూషణం రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, సగ్గు వెంకటి, శ్రీనివాస్ పాల్గొన్నారు.